ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 08.08.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. విద్యార్థులు తమ నిర్ణయాలలో జాతీయ ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.

2. పట్టణ సహకార బ్యాంకుల భద్రతకు పటిష్టమైన సైబర్ , డిజిటల్ భద్రతా చర్యల ఆవశ్యకత ఉందని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా చెప్పారు.

3. దేశ సముద్ర రంగ అభివృద్ధిలో నావికులు కీలక పాత్ర పోషిస్తున్నారని కేంద్ర ఓడరేవులు , జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ అన్నారు.

4. సమాన ప్రాతినిధ్యాన్ని కల్పించే నిష్పక్షపాత, నియోజకవర్గాల పునర్విభజనతో మహిళలకు సాధికారత కల్పించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు కోరారు.

---

Pm IIT delhi

విద్యార్థులు తమ నిర్ణయాలలో జాతీయ ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని,ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. తమ చర్యలు దేశానికి ఏ విధంగా మేలు చేస్తాయో , దేశ అవసరాలను ఎలా తీరుస్తాయో యువత ఆలోచించాలని ప్రధానమంత్రి చెప్పారు. IIT ఢిల్లీ 57వ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ .. మోదీ ... ప్రతి తరం తమ కాలానికి సంబంధించిన ప్రత్యేక సవాళ్లను ఎదుర్కొంటుందని అదే సమయంలో కూడా జాతీయ బాధ్యతను కలిగి ఉంటుందని పేర్కొన్నారు. పట్టభద్రులవుతున్న విద్యార్థులు రాబోయే 30 నుండి 35 ఏళ్లలో

చేపట్టే కార్యక్రమాలు , వికసిత్ భారత్ దిశగా దేశ ప్రయాణంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని ప్రధానమంత్రి అన్నారు.

బైట్: ప్రధాని మోదీ

దేశంలో కొత్త రంగాలు ఆవిర్భవిస్తున్నాయని , ఇవి యువతకు సరికొత్త అవకాశాలను కల్పిస్తున్నాయని ప్రధాని చెప్పారు. సెమీకండక్టర్లు , అంతరిక్షం, డ్రోన్లు వంటి రంగాలను ప్రస్తావించిన ప్రధానమంత్రి.. అన్ని రంగాలలోనూ స్వయం సమృద్ధి సాధించే దిశగా భారత్ కృషి చేస్తోందని తద్వారా వికసిత్ భారత్ ' నిర్మాణానికి బలమైన పునాదిగా నిలుస్తుందని మోదీ పేర్కొన్నారు. జీతభత్యాలు , ఉద్యోగాలు లేదా తాము పనిచేస్తున్న రంగాల ఆధారంగా ఇతరులతో తమను తాము పోల్చుకోవడం మానుకోవాలని విద్యార్థులకు సూచించారు. జీవితం అనేది ర్యాంకుల పట్టికకాదని , ఒకరి ప్రయాణం ఇతరులతో పోటీ పడటం కాదని , అది తమతో తాము చేసుకునే పోటీ అని ప్రధాని చెప్పారు.ఈ సందర్భంగా IIT ఢిల్లీలో Param Pragya అనే హై-పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ సదుపాయాన్ని కూడా ప్రధానమంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ ... ప్రధాని మోదీ దార్శనికత వల్ల భారతదేశ విద్యా వ్యవస్థ అభ్యాసకుడికి ప్రాధాన్యతనిచ్చేదిగా , పరిశోధన ఆధారితమైనదిగా భవిష్యత్తు అవసరాలకు సిద్ధంగా ఉండేదిగా మారిందని అన్నారు.

NSD

Amith shah

పట్టణ సహకార బ్యాంకుల భద్రతకు పటిష్టమైన సైబర్ భద్రత , డిజిటల్ భద్రతా చర్యల ఆవశ్యకత ఉందని కేంద్ర హోం , సహకార శాఖ మంత్రి అమిత్ షా చెప్పారు. ఈరోజు ముంబైలో జరిగిన సహకార నవ-క్రాంతి కార్యక్రమంలో ప్రసంగిస్తూ , డిజిటల్ లావాదేవీల మోసాలు పెరుగుతున్నాయని, బ్యాంకింగ్ భద్రతను మెరుగుపరిచేందుకు పటిష్టమైన ఫోరెన్సిక్ సహకారం అవసరమని మంత్రి చెప్పారు. సైబర్, ఆర్థిక నేరాలను ఎదుర్కోవడంలో నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ NFSU ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. దేశంలోని సహకార

బ్యాంకులన్నింటికీ ఒక సమగ్ర సంస్థగా పనిచేసే 'నేషనల్ అర్బన్ కోఆపరేటివ్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్' NUCFD లో చేరాలని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా సహకార బ్యాంకులన్నిటికీ పిలుపునిచ్చారు. ముంబైలోని ఫోర్ట్ ప్రాంతంలో NUCFDC కొత్త కార్యాలయ సముదాయాన్ని ప్రారంభించిన అనంతరం అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు.

ఈ సంస్థ తన సేవలను మరింత ఆధునికంగా , పారదర్శకంగా ,విశ్వసనీయంగా మారుస్తూ.. బ్యాంకింగ్ రంగాన్ని బలోపేతం చేస్తోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

బైట్: అమిత్ షా

సమృద్ధిని సాధించడానికి కేవలం మూలధన మార్కెట్ మాత్రమే సరిపోదని , స్వయం ఉపాధికి సంబంధించిన సమాంతర వ్యవస్థను కూడా అభివృద్ధి చేయాలని , ఈ విషయంలో సహకార బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తాయని అమిత్ షా పేర్కొన్నారు.

NSD

India electricity

శిలాజ ఇంధనేతర వనరుల ద్వారా 300 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించి భారత్ తన స్వచ్ఛ ఇంధన ప్రయాణంలో ఒక కీలక మైలురాయిని సాధించింది. గత 12 ఏళ్లలో దేశ పునరుత్పాదక ఇంధన సామర్థ్యం 400 శాతం పెరిగిందని కేంద్ర నూతన , పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. శిలాజ ఇంధనేతర వనరుల ద్వారా 300 గిగావాట్ల విద్యుత్ సామర్థ్యాన్ని సాధించడం అనేది , స్వచ్ఛ ఇంధన మార్పు దిశగా దేశ ప్రయాణాన్ని సూచిస్తుంది , ప్రపంచ స్థాయి ప్రమాణాలను నెలకొల్పుతుందని నిరూపిస్తుందని మంత్రి తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం మరింత స్వచ్ఛమైన , పర్యావరణహిత, సుస్థిరమైన భవిష్యత్తును నిర్మిస్తోందని జోషి ఈ సందర్భంగా చెప్పారు.

NSD

**Sonowal**

దేశ సముద్ర రంగ అభివృద్ధిలో నావికులు కీలక పాత్ర పోషిస్తున్నారని కేంద్ర ఓడరేవులు , నౌకాయాన జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ అన్నారు. ప్రతి నావికుడికి భద్రత , గౌరవం, సంక్షేమాన్ని కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. ముంబైలో నావికుల భద్రత సంక్షేమంపై ఈ రోజు నిర్వహించిన జాతీయ స్థాయి సమావేశంలో మంత్రి ప్రసంగిస్తూ.. ప్రపంచంలోనే అగ్రగామి నావిక దేశాలలో ఒకటిగా భారత్ నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా, సముద్రయణ రంగంలో డిజిటల్ వేదికైనా.... E Samudra ను మంత్రి ప్రారంభించారు. ఈ సమావేశంలో ఓడరేవులు, నౌకాయాన జలమార్గాల శాఖ కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ... దేశ సముద్ర విధానం ఆధునిక , చట్టపరమైన అంశాలతో రూపొందించబడిందని, దీర్ఘకాలిక సముద్ర రంగ దార్శనికత తో డిజిటల్-ఆధారిత పాలన దిశగా సాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఉన్న సముద్ర రంగ పరిశ్రమ ప్రతినిధులు, నావికుల సంఘాలు , నియామక సంస్థలు , శిక్షణా సంస్థలు , ప్రభుత్వ సంస్థలు,సముద్ర రంగ నిపుణులు హాజరయ్యారు.

NSD

CJI MP

న్యాయం అందరికీ చేరడం అనేది సంభాషణతోనే మొదలవుతుందని , ప్రజలు ఎదుర్కొంటున్న నిర్దిష్ట సమస్యలకు అనుగుణంగా పరిష్కారాలు అందించాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఈరోజు ఇండోర్‌లో 'న్యాయసేవలను మెరుగుపరచడం" అనే అంశంపై జరిగిన పశ్చిమ మండల ప్రాంతీయ సదస్సులో ప్రసంగిస్తూ.. ఆయన , వివిధ వర్గాల ప్రజల సమస్యలను , వారి సొంత భాషల్లోనే వినాలని సూచించారు. న్యాయ సేవా సంస్థల వాలంటీర్లు బాధితులకు గౌరవప్రదంగా, న్యాయం జరిగేలా సహాయపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో , మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ప్రసంగిస్తూ.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కారణంగా న్యాయ వ్యవస్థలో గణనీయమైన మార్పులు వచ్చాయని

తెలిపారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో , శతాబ్దాల నాటి చట్టాల స్థానంలో కొత్త చట్టాలు రుపొందించబడ్డాయని అన్నారు.

NSD

RIJIJU

దేశంలో మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలన్న శిరోమణి అకాలీ దళ్ డిమాండ్‌ను కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్వాగతించారు. సమాన ప్రాతినిధ్యాన్ని కల్పించే నిష్పక్షపాత , సమానమైన నియోజకవర్గాల పునర్విభజనతో మహిళలకు సాధికారత కల్పించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సోషల్ మీడియా వేదికగా రిజిజు పిలుపునిచ్చారు.

చండీగఢ్‌లో జరిగిన తమ సీనియర్ నాయకుల సమావేశంలో శిరోమణి అకాలీ దళ్ ఈ డిమాండ్‌ను చేసింది. కాగా, 2029లో జరగబోయే సాధారణ ఎన్నికలలో మహిళా రిజర్వేషన్‌ను అమలు చేసేందుకు , తాజా జనాభా గణన ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను వీలైనంత త్వరగా చేపట్టాలని కిరణ్ రిజిజు పేర్కొన్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సోషల్ మీడియాలో అడిగిన మరో ప్రశ్నకు సమాధానంగా ఆయన ఈ విషయాన్ని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తయిన తర్వాతే నారీ శక్తి వందన్ అధినియం మహిళా రిజర్వేషన్ చట్టం అమల్లోకి వస్తుందని రిజిజు స్పష్టం చేశారు.

NSD

VP

ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్ రెండు రోజుల అండమాన్ , నికోబార్ దీవుల పర్యటన నిమిత్తం ఈరోజు విజయపురంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఐఎన్ఎస్ ఉత్క్రోష్ వద్ద ఉపరాష్ట్రపతికి ఘనంగా స్వాగతం పలికారు , నావిక దళ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. ఈ సాయంత్రం జాతీయ స్మారక సెల్యులార్ జైలును ఉపరాష్ట్రపతి సందర్శించి , అమరవీరుల

స్థూపం వద్ద పుష్పాంజలి ఘటిస్తారు, స్వతంత్రతా జ్యోతి వద్ద నివాళులర్పిస్తారు. వీర్ సావర్కర్ సెల్‌తో పాటు , చారిత్రాత్మక సెల్యులార్ జైలులోని సెంట్రల్ టవర్ , వర్క్ షెడ్ ,మ్యూజియం-ఎగ్జిబిషన్ గ్యాలరీ కూడా రాధాకృష్ణన్ సందర్శిస్తారు. అనంతరం జాతీయ స్మారక సెల్యులార్ జైలులో లైట్ అండ్ సౌండ్ షోను ఉపరాష్ట్రపతి వీక్షిస్తారు.

NSD

**NATIONAL POLICE SEMINAR**

హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో లక్ష్య ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి పోలీస్ సెమినార్ జరిగింది. మారుతున్న నేర స్వభావం , సాంకేతిక ఆధారిత ఆధునిక పోలీసింగ్‌పై ఈ సదస్సులో చర్చించారు. మాజీ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా , మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్ కన్వీనర్‌గా వ్యవహరించారు. దేశవ్యాప్తంగా పలువురు ప్రస్తుత , మాజీ పోలీసు అధికారులు పాల్గొన్నారు. సైబర్ నేరాలు , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , డ్రోన్ టెక్నాలజీ , డిజిటల్ ఫోరెన్సిక్స్ , ట్రాఫిక్ నిర్వహణ, కమ్యూనిటీ పోలీసింగ్ వంటి అంశాలపై చర్చించారు.

NSD

Brics bhopal

భారత్ అధ్యక్షతన 11వ బ్రిక్స్ సాంస్కృతిక మంత్రుల సమావేశం ఈరోజు భోపాల్‌లో జరిగింది. బ్రిక్స్ సభ్య , భాగస్వామ్య దేశాల మధ్య సాంస్కృతిక సహకారాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహించారు. 10 బ్రిక్స్ సభ్య దేశాలు , నాలుగు భాగస్వామ్య దేశాలతో సహా 14 దేశాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

NSD